# Bala Sahityam Compilation by Smt.I Pramila

## ముగ్ధ మధుర వాఙ్మయము

పిల్లల పాటలకు ముందు మాట వ్రాయాలంటే మున్నుడి పిల్లల పాటలు అనటం కంటే ముగ్ధ మధుర వాఙ్మయము అనటం చాల సందర్భోచితంగా వుంటుంది (వేటూరి ప్రభాకరశాస్త్రి)

భాష అడవి వంటిది. కవిత ఉద్యానవనము వంటిది. మనుషులను తీసికొంటే పామరులు, పండితులు, బాలలు, యువత, ముదుసలులు, అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అనేటువంటి రకరకాల విభాగాలున్నాయి. అట్లే భాషారీతులున్నాయి. వ్యవహారికము, గ్రాంథికము, కవితలు, జానపదాలు, దేశీయాలు ------ ఇట్లు సేకరించిన వానిలో పిల్లల పాటలను అన్నీ ఒక చోట పొందుపరచిన వేటూరి ప్రభాకర శాస్త్రిగారగ్రగణ్యులు.

దురదృష్టవశాత్తు ఇవన్నీ కాలగర్భంలో కలిసిపోయినా ఎక్కడో ఒక శిథిలావస్థలో వున్న గ్రంథరాజము కంటపడింది. దానిని ప్రాచుర్యములోకి తెచ్చేందుకు శ్రీ కె. వి. ఆర్. రావు గారు పూనుకొన్నారు.

ఉన్నత కవితావాహినికి బాలవాఙ్మయము ఆటపట్టు (సరళాక్షర సౌష్టవము సంగీతచ్ఛాయ యతిప్రాసలు ఇందులో కూడ కనిపిస్తాయి). సులభముగా విని నేర్చుకునేటట్లు పాటపాడుకునేటట్లు వున్నాయి.

చిన్న పిల్లలకు ఇప్పుడు బాటిల్ ఫీడింగ్ వచ్చి బాటిల్స్ పిల్లల చేతికే ఇచ్చే తల్లులు ప్రస్తుతము కానవస్తున్నా పూర్వం ఉగ్గుపాలు అనే చిన్న గిన్నెలో ఆగి, ఆగి పిల్లలకు పాలు పట్టేవారు. ఒకే సారి పట్టితే పొలమారవచ్చని అలాగే ఈ బాలభాషలో తెలియవలసిన విషయములను చిన్న చిన్న ముక్కలుగా చేసి మధ్య మధ్యలో కొంచెము కఠినముగా చేసి పిల్లలకు అందజేయటము జరిగింది. యతిప్రాస, సంగీత ఛాయ పాలమీగడ రుచివలె పిల్లలకు ఇష్టము కలిగించును. ఇప్పుడు బడిలో గూడ పిల్లలకు వచనము ఇది యావు, దీనికి నాలుగుకాళ్ళు అని విసిగించుచున్నారు. అందుకనే పిల్లలు తెలుగు నుడికారానికి, తెలుగు పలుకుబళ్ళకె దూరంగా పెరిగి తెలుగనేది ఒక భాషేనా అనేంత దూరం వెడుతున్నారు.

ఇట్లు

**శ్రీమతి అయినంపూడి ప్రమీలారాణి**

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

బాలాంతపు రజనీకాంతరావుగారు రేడియో అన్నయ్యగా అందరికి సుపరిచితులు. ఎన్నెన్నో పిల్లలు ప్రోగ్రామ్స్ కండక్ట్ చేసి అందంలో ఆణి ముత్యాలను పెరి జేజిమామయ్య పాటలు రూపంలో ఏనాడో సంకలనం చేశారు. మన పాఠకుల దురదృష్టవశాత్తు అందులో ఒక పది గేయాలే దొరికాయి.

## జేజిమామయ్య పాటలు

బాలాంత్రపు రజనీకాంతరావు

### తాయిలం

పేరులోనే వున్నట్లు ఈ పాట తియ్యని తాయిలం తింటున్నట్లుగా వుంటుంది. ఒక చిన్నారి బాలుడు / బాలిక అమ్మని ఎలా అల్లించి బెల్లించి తాయిలం ఇమ్మని అడుగుతాడో చూడండి.

ఆటలు ఆడీ పాటలు పాడీ అలసీవచ్చానే
తియ్య తియ్యని తాయిలమేదో తీసిపెట్టమ్మా ------

పిల్లిపిల్లా కళ్ళూమూసీ పీటా ఎక్కిందీ
కుక్కాపిల్లా తోకాడిస్తూ గుమ్మామెక్కిందీ
కడుపులోని కాకీపిల్లా గంతులేస్తోందీ
తియ్య తియ్యని తాయిల మేదో తీసిపెట్టమ్మా
గూటిలోని బెల్లం ముక్కా కొంచెం పెట్టమ్మా ------
చేటా లోని కొబ్బరి కోరూ చారెడు తియ్యమ్మా
అటకామీది అటుకుల కుండా అమ్మా దింపమ్మా
తియ్య తియ్యని తాయిలమేదో తీసిపెట్టమ్మా-------

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

# బువ్వ

తల్లులు పిల్లలకి బువ్వతినిపించేటప్పుడు పడే పాట్లు

కాకీ, కాకీ, హాష్
కాకీ, కాకీ, రాకే రాకే
పాపాయి బువ్వ తింటోంది
కాకీ, కాకి హాష్

వెండి గిన్నెలో పప్పు బువ్వా
గుంజు, గుంజు గుంజు గుంజు
గోరు, గోరు, గోరు, గోరు

కంచం అంచున రాసే
గోరు గుజ్జా తీసీ
గుజ్జా నోటికి పూసీ
బుజ్జీ నోట ఆం

అత్తా ముద్దా ఆ ఆ ఆ
ఆ ఆ ఆ - ఆం
అమ్మా ముద్దా ఆ ఆ ఆ ఆ
ఆ ఆ ఆ - అం
నాన్నా ముద్దా ఆ ఆ ఆ
ఆ ఆ ఆ - ఆం
కాకి,కాకి,రావే,రావే
బుజ్జీ ముద్దా తినిపోవే

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

## డీ డిక్కు

పిల్లలతో పెద్దలాట సరదాలు

డీ డీ డీ డీ డీ డిక్కు
డీకా డీకా వేడెక్కు ॥డీ॥

పాపబుర్రా, నాన్న బుర్రా
డీకొంటున్నా యెల్లాగట్టి
పాము బుఱ్ఱా మంచి బుఱ్ఱా
ఎవరయినా చెప్పండఱ్ఱా ॥డీ॥

పాప బుఱ్ఱా మంచి బుఱ్ఱా
నాన్న బుఱ్ఱా పాము బుఱ్ఱా
మంచి బుఱ్ఱా మేడెక్కు
పాము బుఱ్ఱా తాడెక్కు ॥డీ॥

పిల్లి బుఱ్ఱా పిట్టబుఱ్ఱా
డీ కొంటున్నా యెల్లాగఱ్ఱా
పిచ్చిబుఱ్ఱా మంచి బుఱ్ఱా
ఎవరయినా చెప్పంబఱ్ఱా ॥డీ॥

పిట్టబుఱ్ఱా మంచి బుఱ్ఱా
పిల్లి బుఱ్ఱా పిచ్చి బుఱ్ఱా
మంచి బుఱ్ఱా గూడెక్కు ॥డీ॥
పిచ్చి బుఱ్ఱా గోడెక్కు

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

## దోబూచి

దోబూచి,  దోబూచి

కళ్ళూ రెండూమూచేచి

అమ్మ కొంగులోదాచేచి

దోబూచి, దోబూచి

నాన్నా పెడీ పాపాయి

కన్నా డేడీ కన్నాడు

బూచాడు బూచాడు

బూచాడంటే బదుమేచి

కళ్ళకి గంతా తీచేచి

చీ చీ చీ, చీ చీ చీ

చీ చీ, అంటే చిగ్గేచి

పక పక పక పక నవ్వేచి

దోబూచి దోబూచి

## పాపాయి నవ్వు

కిల కిల కిల కిల

కిల కిల లాడే పాపాయి నవ్వులూ

తళ తళ తళ తళ

తళ తళ లాడే రత్నాల రవ్వలూ

సిగ్గుల పాపాయి

చిన్ని బుగ్గల్లో

చిన్నారి తామర

చిట్టి మొగ్గల్లో -----

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

పాపాయి మెడలో

ముత్యాలదండా

పాపాయి మొలలో

మొహిరీల పేరూ---------

గల గల గల గల

గల గల లాడే గజ్జెల్ల మువ్వలూ

కల కల కల కల

కల కల లాడే బంగారు పువ్వులు -----------

## ఎలా గొచ్చావు

ఎలాగొచ్చావురా తమ్మూ

నిన్నెవరిచ్చారురా అమ్మకి ----------  ॥ ఎలా॥

అమ్మా జేజికి దణ్ణం పెడితే

అమ్మకి జేజి నిన్నిచ్చిందా

ఆసుపత్రిలో మంతరసానీ

అందుకొని అమ్మకి ఇచ్చిందా.    ॥ ఎలా॥

బొట్టు పెట్టెలో బంగరు పాపను

పెట్టి అమ్మకి ఎవరిచ్చారో

బోసి నవ్వుల బుజ్జిపాపను

చూసి అంతా మురిసేవారే --------------- ॥ ఎలా॥

చేతులు మాతాత పోలికట,

మూతీ మా నాన్న పోలికట,

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

ముక్కూ మా అవ్వ పోలికట,
కళ్ళూ మా అమ్మ పోలికట -------------- ॥ ఎలా॥

ఎల్లా గొచ్చావురా తమ్మూ
నిన్నెవరిచ్చారురా అమ్మకి-----------

## 7. చల్ చల్ గుఱ్ఱం

చల్ చల్ చల్ చల్
చల్ చల్ గుఱ్ఱం
హల్ హల్ హల్ హల్
హల్ హల్ గుఱ్ఱం-----------

తాతా బొజ్జా గుఱ్ఱం ఐతే
మంచీ కథలూ చెపుతాడు
మామా బుజమే గుఱ్ఱం ఐతే
మంచి పెళ్ళీ చేస్తాడు.

ఊరులు పల్లెలు దేశాల్ చూస్తా
అమ్మకి మంచి చీరలు తెస్తా
తాతకి చక్కని శాలువ కొంటా
మామకి అంచుల పంచెలు కొంటా

నాన్నకి మంచి చేతికర్రా
చెప్పుల జోడూ తెచ్చి ఇస్తా
చల్ చల్ చల్ చల్
చల్ చల్ గుర్రం

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

హల్ హల్ హల్ హల్
హల్ హల్ గుబ్బం.

## 8. బురుకూ బురికీలు

బురుకూ బురికీలు ఓ హో
ఎక్కడ దొరికీలు
ముద్దూ పెట్టేవారికి చిట్టీ
బరుకూ బరికీలు ॥ బురుకూ॥

ఉక్కా ఉంగేలు - నోటా
ఊరూ చొంగల్లు
ఎక్కడి కక్కడె ఉరకలు వేసే
చెంగు చెంగీలు ॥బురుకూ॥

గుప్పీ గుప్పిళ్ళూ మూసీ
విప్పీ దొప్పల్లో
ఎప్పటి కప్పుడె వత్తులు వత్తీ
లడ్డూ బరిఫీలు ॥బురుకూ॥

చుబుకూ చుబుకీలు - ఓ హో
గబుకూ గబుకీలు
కుడిచే కుడిచే వేళ్ళూ ఊ డీ
ఉలుకూ ఉలుకీలు ॥
చిట్టి తమ్ములూ - ఓ హో
చిన్నా పాపలూ !
చీచీ అంటే తెరలూ తెరలూ

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

బోచీ నవ్వుల్లా ॥బురుకూ॥

## 9. దొంగ పిల్లి

మ్యావు మ్యావు పిల్లీ
రావె రావె పిల్లీ
ఈ బువ్వ కాస్త తినిపోవే

గోరు వెచ్చపాలూ,
గుజ్జు వెన్నపూసా
బొజ్జనిండా నింపుకొని పోవే -----------

మ్యావు మ్యావు పిల్లీ
రావె రావె పిల్లీ
ఈ బువ్వ కాస్త తినిపోవే

హోసిదొంగ పిల్లీ
పళ్ళేన్ని కిందా
పడగొట్టి మూల చేరావా

మ్యావు మ్యావు పిల్లీ
పోవె పోవె పిల్లీ
ఈ బువ్వ నీకు కాదులేవే ----------------

## 10. అమ్మో వెతుక్కో

నాన్న కోటు వెనకా

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

నక్కీ కూచుంటా
అమ్మా - వెతుక్కో మంటాను

అమ్మ వెతక లేకా
అటు ఇటూ చూస్తే
కాళ్ళా గజ్జెలు ఘల్లు
ఘల్లు మనిపిస్తా
కొద్దిగా వంగి కనిపిస్తాను.

అమ్మ నన్నుచూసీ
పట్టుకోవస్తే
అందకుండ పారిపోతాను.

ఇంద ఇంద పాపా
ఇంద తాయ మంటూ
అమ్మ నావెంట వస్తుంది

అమ్మ చేతిలోనీ
తాయాన్ని చూచీ
అట్టట్టే దొరికి పోతాను.

## 11. పిచికమ్మా

పిచికమ్మా ఓ పిచికమ్మా
కిచ కిచ మంటూ ఏమీ కథలూ
పిచికమ్మా చెపుతావో, మరిచెప్పమ్మా................

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

కొమ్మమీద కనిపిస్తావే

కమ్మ కమ్మగా కూస్తావే

కిటికీ పైనీ వాలీ చెవిలో

కిచ కిచ మంటూ ఏమీ కథలు

చెపుతావో, మరి చెప్పమ్మా -----------

పిచికమ్మా, ఓ పిచికమ్మా

అమ్మా బియ్యం పెరుతు వుంటే

నమ్మాకంగా పక్కన చేరీ

ముక్కున గింజా కరుచుకోనీ

చటుక్కున నువ్వెగి రీ పోతావ్----------

కిచకిచ మంటూ ఏమీ కథలూ

చెపుతావో మరి చెప్పమ్మా ----------

పిచికమ్మా ఓ పిచికమ్మా -----------

Join Telugu Bhakti Pages group to get updates.
Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/